తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం 20 నవంబర్ 2025 | పేజీలు : 8
Follow :

## కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**పెన్ పహాడ్, నవంబర్ 19 (జనంసాక్షి) :** కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రైతులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.
పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అనంతారం, నారాయణగూడెం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యంలో గడ్డి,తాలు,దుమ్ము, మట్టి పెల్లలు లేకుండా శుభ్రపర్చి ధాన్యాన్నికొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కోరారు.ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే కొనుగోలు వివరాలను ట్యాబ్ లో నమోదు చేస్తే వేగవంతంగా రైతులకు డబ్బులు అకౌంట్ లో జమ చేయవచ్చు అని అన్నారు.



**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం**

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందజేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.అనంతారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు నిమ్మల రేణుక, తాళ్లూరి రమాదేవి ల ఇంటి నిర్మాణములను పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా లబ్ధిదారులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇస్తే ఇసుక ఉచితంగా ఇస్తారని రవాణా ఖర్చులు లబ్ధిదారులు భరించాలని తెలిపారు.ఇంకా ఎన్ని రోజులలో ఇల్లు పూర్తి అవుతుంది?ఎన్ని డబ్బులు అకౌంట్ లో జమ అయినాయి? అని కలెక్టర్ లబ్ధిదారులను అడగగా రెండు రోజుల క్రితమే స్లాబ్ వేశామని ఇంకో 40 రోజులలో పూర్తి చేస్తామని,ఇప్పటికి రెండు విడతలలో రెండు లక్షల రూపాయలు అకౌంట్ లో జమ అయ్యాయని కలెక్టర్ కు తెలిపారు.అక్కడే ఉన్న విద్యార్థిని నీ పేరెంటి? ఎక్కడ, ఏ తరగతి చదువు తున్నావు? అని అడగగా పేరు వంశీ అని, ప్రభుత్వ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్నాను అని కలెక్టర్ కు తెలిపారు.బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ లాల్ నాయక్,ఎంపిడిఓ జానయ్య, ఏఓ అనిల్,హౌజింగ్ ఏఈ నాగరాజు,ఏఈఓ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య,పిఏసిఎస్ కార్యదర్శి సైదులు తదితరులు ఉన్నారు.



## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా మెన్స్ డే

**రామన్నపేట, నవంబర్ 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, సత్తయ్య, మల్లేష్, ఆలీం, ప్రవీణ్, పునందాస్, వినోద, లక్ష్మీదేవీ, మహాలక్ష్మి, కరుణ, మమత, లావణ్య, ఫారియా, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, ఉమారాణి, చైతన్య, సంధ్య, బి మమత, శైలజ, అనూష, శ్వేత, పి. లావణ్య, రేణుక, కళ్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి..

**మణుగూరు,నవంబర్ 19 (జనం సాక్షి):** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ, శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలకు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా ఆరోగ్యకరమైన దిశలో నడిపేందుకు శని, ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు, జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాల్వంచలోని

మిగతా 2లో

## సూర్యాపేట జిల్లా వాసికి అంతర్జాతీయ గుర్తింపు

### సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రావుల కృష్ణకు పలువురి ప్రశంసలు

### జర్మనీలో సుస్థిర విద్యపై ప్రదర్శన



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగానికి చెందిన డాక్టర్ రావుల కృష్ణయ్య, పరిశోధక విద్యార్థిని సాక్షి సంయుక్తంగా చేసిన పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇండిజెనియస్ ప్రాక్టీసెస్ అండ్ క్రియేటివ్ ఇన్ స్ట్రక్షన్ ఎన్ హన్సింగ్ సస్టైనబిలిటీ వయా స్టోరీ టెల్లింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే శీర్షికతో వీరు రూపొందించిన పరిశోధనా పత్రం, జర్మన్ కమిషన్ ఫర్ యునెస్కో, జర్మన్ రెక్టర్స్ కాన్ఫరెన్స్ సంయుక్తంగా జర్మనీలోని హానోవర్ నగరంలో ఈ నెల 19 నుంచి 21 మధ్య నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో సమర్పణకు ఎంపికైంది.డాక్టర్ కృష్ణయ్య ఈ సదస్సులో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు.స్వదేశీ జ్ఞాన వ్యవస్థలు, కథా పద్ధతులు, కళా ఆధారిత బోధనా విధానాలు, ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధికి ఎలా తోడ్పడతాయనే అంశాన్ని ఈ అధ్యయనం ప్రతిపాదించడం విశేషం.పరిశోధన నాణ్యతను గుర్తిస్తూ నిర్వాహకులు 600 యూరోల గ్రాంట్ మంజూరు చేశారు.ఈ విజయంతో సృజనాత్మక బోధన, సాంస్కృతిక ఆధారిత విద్యా విధానాలు, సస్టైనబిలిటీ అధ్యయనాలకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రోత్సాహం మరోసారి ప్రతిఫలించింది.సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలంలోని ఎంవి సింగారం గ్రామంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఎదిగిన డాక్టర్ కృష్ణయ్య సాధించిన ఈ విజయం అనేక మందికి ప్రేరణగా నిలుస్తుంది.

## ముమ్మాటికీ కర్ల రాజేష్ మృతి పోలీస్ హత్యే..

### ○టి ఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ ○నాలుగో రోజుకు చేరుకున్న నిరసన○ నల్ల బ్యాడ్జీలతో రోడ్ పై నిరసన



**కోదాడ,( జనంసాక్షి):** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతి ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సహజ మరణం కాదని, అగ్రకులాల రాజ్యంలో పోలీస్ హత్యగా పేర్కొంటూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ, , కుల సంఘాలు, కుటుంబం సభ్యుల అద్వర్యంలో బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ మృత దేహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టింది. ఈ నిరసన మృతుడు రాజేష్ కుటుంబానికి న్యాయం కావాలనే డిమాండ్తో టిఆర్పి నాయకులు, కుల సంఘాలు కుటుంబానికి తోడుగా నిలిచాయి. టిఆర్పిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ....ఈ ఘటన జరిగిన నాలుగు రోజులు గడిచినా ఉన్నత అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ సుధీర్ రెడ్డి, సీఐలపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమని వట్టే జానయ్య యాదవ్ ఏద్దేవా చేశారు. మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకుంటూ, సర్వీస్ నుంచి రిమూవల్ చేస్తూ బాధిత కుటుంబానికి ఎక్స్రగ్రెసియా ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్పి నాయకులు వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కుటుంబానికి మద్దతు తెలిపారు. సంఘటనపై త్వరితగతిన, నిష్పక్షపాత విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రాజేష్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై మాట్లాడుత,మా బిడ్డ రాజేష్ ఎలాంటి తప్పు లేదు. మృతి పట్ల నిజం వెలుగులోకి రావాలి. అతని మరణానికి బాధ్యులెవరైనా శిక్షించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ధర్మ సామజి వాది పార్టీ నాయకులు విశారాధన్ మహారాజ్, గాంధీ నగర్ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితాలను మార్చే శక్తి

## విద్యార్థుల" ఫ్రెషర్స్ డే" లో ప్రిన్సిపాల్ సులోచన రాణి




**టేకులపల్లి, నవంబర్ 19 (జనంసాక్షి):**
ప్రతి ఒక్కరి జీవితాలను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉన్నదని, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి తాను ఏర్పాటు చేసుకున్నటువంటి లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి నందు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ " ఫ్రెషర్స్ డే" ను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి అధ్యక్షత వహించి విద్యార్థులకు పలు అంశాలను విశద పరిచారు.ప్రతి విద్యార్థిలో అంతర్గత శక్తి ఉంటుంద ని, తాను అనుకున్నది సాధించా లంటే తనలోని ఆ ప్రతిభ బయటికి రావాలని కోరారు.ప్రతి ఒక్కరి జీవితాలను మార్చే ఆ శక్తి విద్యకు మాత్రమే ఉన్నదని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి తాను ఏర్పాటు చేసుకున్నటువంటి లక్ష్యాన్నిసాధించా లని, మంచి విద్యా ఉద్యోగ అవకాశాలను సాధిం చాలని కోరారు. అందుకు మన కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి అన్ని సదు పాయాలను సద్వినియోగ పరుచుకొని రాబోయే పరీక్షలలో మంచి మార్కులు సాధించి జిల్లా,రాష్ట్రస్థాయిలో మన కళాశాల పేరును నిలుపాలని కోరారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు విపులంగా విశ్లేషించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, బాబురావు, శంకర్రావు, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి,ప్రమోద్ కుమార్,నాగేశ్వరరావు, సంజీవరెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి..

శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు.

**అడవుల్లో గంజాయి సాగు నివారించాలి:**
అటవీశాఖ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం వనవిహారాల్లో కుటుంబాలు, పిల్లలు ఉపయోగించే సౌకర్యాలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపించిన వెంటనే సమాచారాన్ని పోలీసులకు చేరవేసి తక్షణ చర్యలు నిర్ధారించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ల పనితీరును బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఔషధాల స్టాక్ వివరాలను ప్రతి నెల క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అక్రమ విక్రయాలను అరికట్టాలని డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశించారు. ఇంటర్ కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం పెంచాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా సాగు చేపట్టిన, సరఫరా చేసిన ఆ వివరాలను 1908 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, పోలీస్ మరియు అటవీశాఖ అధికారులు, డ్రగ్ కంట్రోల్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**మణుగూరు నవంబర్ 19 (జనంసాక్షి):**
దేశ తొలి మహిళా ప్రధాని గా ఇందిరా గాంధీ ఎన్నో సేవలు అందించారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఇందిరా గాంధీ పాలన సమయంలో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ప్రధాని హోదాలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకోని ముందుకు నడిచారు. భారతదేశ చరిత్ర ఎన్నటికీ మర్చిపోలేని వ్యక్తుల్లో ఆమె ఒకరు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయారు. అలాంటి గొప్ప నాయకురాలి జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ ని దేశం మొత్తం గుర్తుంచుకోవాల్సిన రోజు ఇది. దేశంలో ఇల్లు లేని నిరుపేదలకు పక్క ఇల్లు కట్టించిన మహనీయురాలు ఇందిరా గాంధీ ఎన్నో సంచలనమైన నిర్ణయాలు తీసుకొని దేశ ప్రగతికి తోడ్పడిన భారతదేశ తొలి మహిళగా మరువలేని సేవలు భారత దేశానికి అందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు రాజు , ఐ ఎన్ టి యు సి సెంట్రల్ బ్రాంచ్ సెక్రటరీ సామ శ్రీనివాస్ రెడ్డి , మండల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థుల

## 'ఎడ్యుకేషనల్ ట్రిప్

**ఖమ్మం, (జనం సాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యక్ష అభ్యసన%-%అనుభవాలు కల్పించుటకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ యాజమాన్యం ఫీల్డ్ ట్రిప్‌లను నిర్వహించడం జరిగినది. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులకు పాడి పరిశ్రమ, పాలఉత్పత్తి మరియు నిల్వచేయడం వంటి అంశాల పైన అవగాహన మరియు ప్రత్యక్ష అభ్యసన%-%అనుభవాలు కల్పించుటకు తెలంగాణ విజయ డెయిరీ కేంద్రాన్ని సందర్శించడం జరిగినది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల ఉత్పత్తి కేంద్రములోని వివిధ విభాగాలను, యంత్ర సామాగ్రిని ప్రత్యక్షంగా చూస్తూ పాల నుండి వివిధ రకాల పదార్థాలు ఎలా ఉత్పత్తి చేయబడతాయో వాటిని ఎలా నిల్వచేసి అమ్మకానికి ఉంచుతారో తెలుసుకొని కొత్త అనుభూతిని విజ్ఞానాన్ని పొందడం జరిగినది. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించుటకు ఫీల్డ్ ట్రిప్స్ ఉపయోగపడతాయని తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా చూడటం వలన సంపూర్ణమైన జ్ఞానాన్ని పొంది సృజనాత్మకత నైపుణ్యాలు పెంపొందించుటకు విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి డిప్యూటి డైరెక్టర్ కె.రవికుమార్, జూనియర్ ఇంజనీర్ నాగమణి విద్యార్థులకు డెయిరీ కేంద్రములోని వివిధ అంశాల గురించి, సైన్స్ మరియు టెక్నాలజీ ప్రాధాన్యతను, స్కిల్స్‌ను ఎంతో చక్కగా వివరించి విద్యార్థులను సైంటిఫిక్‌గా ఆలోచించేల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# కోతుల బారీ నుండి ప్రజలను , పంట పొలాలను కాపాడాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**భువనగిరి రూరల్,నవంబర్ 19(జనం సాక్షి)**
కోతుల బారీ నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో కోతల సంతతి పెరిగి ప్రజలు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోతుల మూలంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా చిన్నాభిన్నమవుతుందని అన్నారు. గ్రామంలో ఇండ్ల మధ్యన ఖాళీ స్థలాలలో కూరగాయలు, పూల మొక్కలు , పండ్ల చెట్లు పెంచుకునే వారని కోతులు బెడద పెరిగి మొక్కలకు, చెట్లకు, పండ్ల తోటలకు రక్షణ లేదని వాటిని పెంచినా కోతులు మొత్తం ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. ఇండ్లల్లో ఉండే గృహినిలపైన, ముసలి వారి పైన స్కూలుకు వెళ్లే విద్యార్థుల పైన కోతులు దాడి చేసి కరిచి గాయపరుస్తున్నాయని అన్నారు. పంట పోలాలు కూడా కోతుల వల్ల నాశనమవు తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అడవులలో ఉండే కోతులు గ్రామాలలో చొరబడి అన్ని రకాల ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఎప్పటికైనా ప్రభుత్వం కోతుల నివారణకు తగు చర్యలు చేపట్టాలని అడవుల్లోకి కోతులను పంపించి వాటికి సరైన ఆహారము, నీళ్లను అడవులలో ఏర్పాటుచేసి ప్రజలను కోతుల బాధ నుండి విముక్తి చేసి తగిన రక్షణ కల్పించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లేపల్లి కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , నాయకులు యండి. జహంగీర్, బొల్లెపల్లి స్వామి, కడారి కృష్ణ , పిట్టల వెంకటేష్ , బోయిపల్లి దామోదర్ రెడ్డి, నీలం వెంకటేష్, రాయపురం రాములు, ఏదునూరి దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

## దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..

దమ్మపేట నవంబర్ 19 (జనం సాక్షి): బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దమ్మపేట మండల అధ్యక్షులు దొడ్డ రమేష్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ మేచ్చా నాగేశ్వరరావు ఆదేశాలతో దమ్మపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లమరమ్మత్తులు తక్షణమేచేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదలతో నిరసన తెలియజేసి ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు దొడ్డా రమేష్ మాట్లాడుతూ మండలంలో గుంతలు పడ్డ రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు 70% పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సం.లు దాటినా వాటిని పట్టించుకోవడం లేదని వెంటనే ఆ పనులను పూర్తి చెయ్యాలని అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు,యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను,బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,మండల నాయకులు సోడెం గంగరాజు,కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న,కోర్స వెంకటేశ్వరావు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,తోలేం మల్లేశ్వరావు,వల్లెపు నాగేశ్వరావు,కేసిన మధు,వాడపల్లి ఆనందరావు,మిడత లక్ష్మీనారాయణ,గణేష్,నూతి అజయ్,మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.







# సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు జయప్రదం చేయండి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య

**టేకులపల్లి, నవంబర్ 19(జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) వందేళ్ళ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం గుగులోత్ శ్రీను అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ వందేళ్ళ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. శత వసంతాల వేడుకల్లో సిపిఐ కు పూర్వ వైభవం వస్తుందని, లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టణంలో డిసెంబర్ 26వ తేదీన జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు, భారతదేశ ముఖ్య నాయకులు, వేలాదిమంది జనసేవా దళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నామని, సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు శిక్షణ సామాజిక సేవా కార్యక్రమంలో జనసేన భాగస్వామ్యం కావాలని,నవంబర్ 21 రానున్న రాష్ట్ర ప్రజా జాతరకు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్, మండల నాయకులు అయిత శ్రీరాములు, ఎజ్జు భాస్కర్, జోగా నాగేంద్రబాబు, కే సతీష్, సిహెచ్ కోటేష్, టి లక్ష్మణ్, రాధాకృష్ణ,సోనీ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లను మరమ్మతులు చేయండి

## - బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేత

**బూర్గంపహాడ్ నవంబర్ 19 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలో గుంతలమయమైన ప్రధాన రహదారులు, లింకు రోడ్లను మరమ్మత్తులు చేయించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల శ్రేణులు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి నుండి మండల పరిషత్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో జములా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు పాడైపోయినాయి. వెంటనే మండలంలోని ప్రధాన రహదార్లతో పాటు లింకు రోడ్లు మరమత్తులు చేయించాలని, ఇంకా మండలంలో ఉన్న లింకు రోడ్లు మరమత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇట్టి రోడ్ల మరమత్తుల విషయంలో ఆలస్యం జరిగితే బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసనలు చేపడతామని, మేము ప్రజల తరుపున ఇస్తున్న ఈ వినతిపత్రాన్ని మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని గౌరవ పూర్వకంగా కోరుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మేడగం లక్షినారాయణ రెడ్డి, బండారు లక్షి నారాయణ, పొడియం నరేంద్ర, బి ఆర్ టి యు నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బోరం శ్రీనివాస్ రావు, సారపాక టౌన్ ప్రెసిడెంట్, కొంకంచి శ్రీను, బొల్లు సాంబశివ రావు, చల్లకోటి పూర్ణ, లక్ష్మి చైతన్య రెడ్డి, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ బానోత్ శ్రీను, తుపాకుల రవి, సాధిక్ పాషా, ఆంజినేయులు, పాటి అశోక్, పంగి సురేష్, కర్రి నాగేశ్వరావు, బొబ్బిలి, గుల్ మొహ్మద్, నిమ్మల వెంకటేశ్వర్లు, నీలోఫర్, అరుణ్ ప్రసాద్, దాసు, మాజీ ఎంపీటీసీ వెంకటరమన, కె వెంకటేశ్వర్లు, షైక్ బికారి, తోకల నాగరాజు, శ్రీను, జి అశోక్, టిప్పు సుల్తాన్, రంజిత్, కోట జయ రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ నాయకుడు కెవిఆర్ ను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్

**కల్లూరు నవంబర్ 19(జనంసాక్షి)** కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు కొడవటి వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్ )కుమారుడు ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్లు భాగం నీరజాదేవి, దోమ ఆనంద్ బాబు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కె.వి.ఆర్ కుటుంబాన్ని పరామర్శించారు. యువకుడైన కుమారుని కోల్పోయి మనోవేదనతో కన్నీరు మున్నేరుగా విలపిస్తు బాధపడుతున్న కొడవటి వెంకటేశ్వరరావును అక్కున చేర్చుకొని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు, నల్లజాల మంగపతి, ఆళ్లకుంట నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 24న ఐటీడీఏ ఎదుట టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శన

## పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

## సిఆర్టిలకు,డైలీ వేజెస్ వర్కర్లకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలి, వారిని రెగ్యులరైజ్ చేయాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**టేకులపల్లి,నవంబర్ 19(జనంసాక్షి):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో ఉన్న పండిట్స్,పిఈటి పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి పండిట్లు,పిఈటిలకు పదోన్నతులు ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. వైటిసి ఇల్లందులో జరుగుతున్న గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఇస్తున్న వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్విని యోగం చేసుకొని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలలో లాంగ్వేజ్ పండిట్స్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని, కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలోని లాంగ్వేజ్ పండిట్స్,పిఈటి పోస్టుల ను మాత్రమే అప్గ్రేడ్ చేయలేదని,వాటిని వెంటనే అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టి లకు,డైలీ వేజెస్ వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, వారికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలుచెల్లించాలని అన్నారు. జీవో 317 అలకేషన్లో అనేకమంది ఉపాధ్యాయులు స్థానిక జిల్లాలో కాకుండా వేరువేరు జిల్లాలకు అలకేట్ చేయబడడం వల్ల వారు వారి యొక్క స్థానికతను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారందరినీ వారి స్థానిక జిల్లాలకు అలకేట్ చేసి న్యాయం చేయాలని, జీవో 317 డిప్యూటేషన్లలో కన్వర్టెడ్ ఆశ్రమపాఠశాలలలో అవకాశాలు కల్పించాలని,అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,సర్వీస్ పర్సన్లను నియమించాలని, ఆశ్రమ ఉన్నత పాఠశాల లకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యూఓ, ఎటిడిఓ, డిటిడిఓ ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని,అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యూఓ పోస్టులు మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని,అన్ని జిల్లా లలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ అకడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమశాఖలో ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24న ఐటీడీఏ భద్రాచలం కార్యాల యం ఎదుట, డిసెంబర్ 12న కమిషనర్ గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని, ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, సిఆర్టిలు,డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.భాగ్యరావు, జి.కిషన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్,సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి బి.తారాసింగ్,జిల్లా కౌన్సిలర్ ఎస్కే.నాగుల్ మీరా, మూన,బి.హరిసింగ్ పాల్గొన్నారు.

## మనస్థాపనతో గృహిణి ఆత్మహత్య.,

**కనగల్, నవంబర్ 19 (జనంసాక్షి)**

మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కనగల్ గ్రామ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై కే రాజీవ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంకనగల్ మండల కేంద్రానికి చెందిన కందిమల్ల పూజ (19) సంవత్సరాలు అను గృహిణి తమ సొంత అవసరాల కోసం భర్త, అత్తమామలకు తెలియకుండా తన ఒంటిపై ఉన్న బంగారు అభరణాలను అమ్ముకోవడం వచ్చిన డబ్బులను వాడుకుంది ఈ విషయం ఎక్కడ తెలుస్తదోన ని బెంగ చెంది ఈనెల 16న ఇంట్లో ఎవరు లేనిది చూసి పురుగుల మందు తాగింది, కుటుంబ సభ్యులుసాయంత్రం పనులు ముగించుకొని ఇంట్లోకి వచ్చేసరికి పూజ స్పృహ కోల్పోయి పడిపోవడంతో గమనించిన వారు వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండకు తరలించగా అక్కడి డాక్టర్ల సలహా మేరకు హైదరాబాదులోని యశోద హాస్పిటల్కు తరలించి చికిత్స కొనసాగించారు చికిత్స పొందుతూ మంగళవారం పూజ చనిపోవడం జరిగింది. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజీవ్ రెడ్డి తెలియజేశారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**టేకులపల్లి, నవంబర్ 19(జనంసాక్షి):**

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు బుధవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్, బుర్ర ధర్మయ్య గౌడ్, మోకాళ్ళ పోశాలు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్,వీరభద్రం, మూడు సంజయ్, నర్సింగ్ లక్ష్మయ్య, రాసమల్ల నరసయ్య, కలుత్తూరి మునుస్వామి, వాసాల తిరుపతి, ఎదలపల్లి బాబు, నవీన్,బానోత్ రవి, సర్దార్, సేవ్యా, భూక్య ఈశ్వర్,నాగేష్,జరపుల శివ,నరేందర్, లేవుడ్యా సురేష్, రాజా,హనుమంతు, నర్సింగ్ సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబనికి క్వింటాల్ బియ్యం అందజేత

చౌటుప్పల్ నవంబర్19(జనంసాక్షి)

గట్టుప్పల మండల కేంద్రం లో ఇటీవల పగిల్లా శంకరయ్య మృతి చెందడం తో వారి కుటుంబ సబ్యులను బుధవారం ఇ ఎల్ వి బాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల అశోక్ వారిని పరామర్శించి క్వింటాల్ బియ్యం అందజేశారు. వారి పిల్లల చదువులకు వారి ఇంటి నిర్మాణానికి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరిగే శంకర్, బండమీది కిరణ్,పెదగని మనోజ్,పగిల్లా శంకరయ్య,వెంకటయ్య,పెదగాని నాగరాజు ప్రవీణ్ రెడ్డి, మాధగని సందీప్, మకం అజయ్,బొట్ట శ్రవణ్,బండారు నరేష్,దుబ్బాక వెంకట్, డీజె మహేష్ సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు





## నూతన విత్తన చట్టంపై అవగాహన

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

నూతన విత్తన చట్ట ముసాయిదా బిల్లు 2025కు సంబంధించి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విత్తన డీలర్లు, సీడ్ ప్రొడక్షన్ ఆర్గనైజర్స్, డిస్ట్రిబ్యూటర్లు , వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులు సమక్షంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం, కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం వారు ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో బుధవారం సమావేశం నిర్వహించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త చంద్రశేఖర్,వ్యవసాయ పరిశోధన స్థానం కంపసాగర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ నూతన విత్తన చట్ట విధివిధానాలు వివరించారు.హాజరైన అధికారులు, విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు, రైతులు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేందుకు కావాల్సిన సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ సలహాలను, సూచనలను వ్యవసాయ యూనివర్సిటీ ద్వారా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీధర్ రెడ్డి , డిహెచ్ఎస్ఓ నాగయ్య, వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, ఎఫ్పీఓ చైర్మన్లు, విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో 24 25 తేదీలలో జరుగు సిఐటియు జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ. పిలుపు

**పెన్ పహాడ్ నవంబర్ 19 (జనంసాక్షి) :**




జిల్లా కేంద్రంలో 24 25 తేదీలలో జరుగు సిఐటియు జిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని బుధవారం మండల లో వివిధ గ్రామాల కార్మికులతో కలిసి జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు నిరంతరం పోరాడుతున్నది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఈ దేశంలో ఎంతో సంపద సృష్టించి లక్షలాది మంది కి ఉద్యోగాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా ఆయన మద్దతు దారులైన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చింది నాలుగు లేబర్ కోడ్లు రద్దయేంతవరకు కార్మికుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా మహాసభకు మండలంలోని ఉన్నటువంటి వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు . విజయ్. హనుమంతు. బిక్షం. వెంకటయ్య. వెంకన్న. శీను. సైదులు. మైసయ్య .తదితరులు పాల్గొన్నారు.



భారత తొలి మహిళా ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీజీ జయంతి సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆ మహనీయురాలికి కాంగ్రెస్ మండల పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు, స్వీట్లు పంచి ఇందిరా గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ మహిళా శక్తి సామర్థ్యాలకు స్ఫూర్తిదాయకం ఇందిర గాంధీజీ జీవితం అని గరీబి హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి మరువలేనిదని దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని కాంగ్రెస్ నాయకులు ఆమె సేవలను కొనియాడారు. **జనంసాక్షి ,కొండమల్లేపల్లి.**



## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**చౌటుప్పల్ నవంబర్ 19(జనంసాక్షి)**

పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్యన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. అందులో భాగంగా బుధవారం ఐరా గ్లోబల్ స్కూల్ యాజమాన్యం అరుణ – శ్రీకాంత్ దంపతులు తమ కుమార్తె మాన్విత పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలాధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోర్పునూరి నర్సింహ గౌడ్, గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, అందొజు సన్నిధ్ చారి, బోడిగె భానుగౌడ్, చెరుకు చైతన్య, చందుగౌడ్, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కల్యాణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 19. ( జనం సాక్షి):







సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలను మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి,నివాళులు అర్పిస్తూ కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచినా అని చెప్పారు. గరీబీ హటావో,హరిజన గిరిజన,సంక్షేమాలు బ్యాంకుల జాతీయకరణ రాజభరణాల రద్దు సంస్కరణలు తీసుకొచ్చి దేశములోనే మహోన్నతమైన మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయురాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి కారంటోత్ బిక్షపతి నాయక్,కార్యదర్శి నోముల మాధవరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మండల నాయకులు ఉప్పల లింగస్వామి,దోనూరు జైపాల్ రెడ్డి,సుర్వి ముత్యాలు,యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరంటోతు రమేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,బాలగోని మల్లేష్ గౌడ్, రవికుమార్, అబ్బనగొని వంశీ యాదవ్,శేఖర్,పర్సనబోయిన నరసింహ,కేసాని దిలీప్, సింగం కృష్ణ, గార్లపాటి వెంకటేశం గుప్తా,చిలువేరు నరసింహ,మినుగు గోపాలు,సుభాష్ గౌడ్,చిలువేరు పాలా అంజయ్య, తదితరులు,పాల్గొన్నారు.

# చర్ల మండలంలోని గుంతలు పడ్డ రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి : బిఆర్ఎస్



**చర్ల జనంసాక్షి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ పిలుపు మేరకు చర్ల మండలం లోని గుంతలు పడ్డ రోడ్లు సమస్యల పై చర్ల ఎంపీడీవో ఆఫీస్ లో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో ఈదయ్య కు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ విషయంపై ఈదయ్య స్పందించి కలెక్టర్ ఐటిడిఏ పిఓ తెలియజేస్తాను అని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా దొడ్డి తాతరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాలో ఇసుక లారీల వలన ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రోడ్లను పట్టించుకోక పోవడం వలన రోడ్లు అన్ని గోతులు గుంటలతో నిండి పోయినవి గోతులు తప్ప రోడ్డులు కనిపించడం లేదు ఇంటి నుండి బండిపై బయటకు వెళ్లిన మనిషి ఇంటికి తిరిగి వచ్చే వరకు బయపడుతున్నారు అనేక మంది యువకులు చనిపోయారు ఇసుక లారీల వలన రోడ్లు పాడైంది ఒక వంతు దుమ్ము దూళి తో దగ్గు ఊపిరి తిత్తులు పాడైపోతున్నాయి ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నరు చర్ల మండలంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు పట్టించుకునే నాథుడే లేదు ఇకనైనా రోడ్డు వేసి ప్రజలకు న్యాయం చేయాని ఎడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తున్నే ఉంటామని తెలియజేసారు ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ గొర్ల రాజబాబు జోగిరాజు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు కాకి అనిల్ తూర్రం రవి కుమార్ గోరింట్ల వెంకటేశ్వరరావు అంబోజి సతీష్ చందామల్ల వాణి కారం కన్నారావు కట్టం కన్నారావు సంతపూరి సతీష్ కనుకు వీరభద్రం వంకాయల కృష్ణ పవన్ సాంబశివరావు చెన్నుమల్ల వంశి ఎడ్ల రాందాసు కుక్కడప్పు సాయి కనితి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నారు పోసేందుకు నారు మడి సిద్ధం..

# ఒక పక్క దాల్వా పంటకు నారుమళ్ళు సిద్ధం

## మరోపక్క వరికోతల ప్రారంభం

**పెనుబల్లి, నవంబర్,19 (జనంసాక్షి):**
పెనుబల్లి మండల పరిధిలోని కొన్ని గ్రామాలలోరైతులు వరి కోతలు పూర్తిచేసి, వేసంగి దాల్వాపంటకు నారు పోసేందుకు నారు మళ్లను సిద్ధం చేస్తున్నారు, మరో పక్క వరికోతలు ప్రారంభించి రైతులు బిజీ బిజీగా ఉన్నారు, మండల పరిధిలోని బయన్నగూడెం తుమ్మలపల్లి కుప్పెనకుంట, ముత్త గూడెం, కొత్త కారాయిగూడెం, పాత కారాయి గూడెం, కోంద్రుపాడు, లాంకాసాగర్,తదితర గ్రామాలలో వరి కోతల పూర్తయి దాల్వా పంటకు సిద్ధమవుతున్నారు, వీఎం బంజర్, పెనుబల్లి గ్రామాలలో వరి కోతలు ప్రారంభంకాగా, లింగగూడెం, గౌరారం, భవన్న పాలెం, గంగాదేవిపాడు, తదితర గ్రామాల్లో వరి కోతలు సాగుతు న్నాయి,ఈ ఏడాది అధికవర్షాలకుమండలంలో వరిపంటలు దెబ్బతిన్నాయి, పొలి సరిగాలేక దాన్యం దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయని, ఎకరానికి ఇరవై నుండి ఇరవై ఐదు బస్తాలు మాత్రమే దిగుబడి అవుతున్నాయని రైతులు తమబాధనువ్యక్తం చేస్తున్నారు, వరిపంటతోపాటు పత్తి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది, మిర్చి పత్తి రైతులకు పెట్టుబడ్డులు కూడా రాక రైతులు బాధపడుతున్నారు.


ముమ్మరంగా సాగుతున్న వరి కోతలు..



# వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**చౌటుప్పల్ నవంబర్ 19(జనం సాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 35వ అంతర్జాతీయ వయోధికుల దినోత్సవ వేడుకల్లో చౌటుప్పల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వయోధికుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 'వయోధికులపై వారసుల వేధింపుల నివారణ' అనే అంశంపై విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చౌటుప్పల్ టీజీ గురుకుల పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీలో పి. నిఖిత, ఉపన్యాస పోటీలో ఎం. నీలిమ ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు, మండల శాఖ అధ్యక్షుడు కానుగుల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గోషిక లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు బి. లక్ష్మీనారాయణ, బి. అంజయ్య, జి. మురళి, ఐ. విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

# నిందితులు బైండోవర్ కేసులు ఉల్లంఘిస్తే వారిపై కఠినంగా శిక్షిస్తాం

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తిని సబ్ జైలుకు తరలింపు



**దేవరకొండ, నవంబర్ 19 (జనం సాక్షి)**
నాటు సారా తయారు చేసినా,విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.క్రితం సెప్టెంబర్ నెలలో నేరేడు గుమ్మ మండలం జోడుబాయి తండకు చెందిన సభావత్ శంకర్ అనే వ్యక్తిని నల్ల బెల్లం పట్టిక కేసులో నిందితుడిగా ఉండి మళ్లీ అదే వ్యక్తి నిబంధనలు ఉల్లంఘించి నల్ల బెల్లం పట్టిక కేసులో మంగళవారం ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డాడు. దింతో మరల నల్ల బెల్లం పట్టిక కేసులు నిందితుడిగా వ్యవహరించినందుకు స్థానిక తహసిల్దార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ నిందితుడికి దేవరకొండ సబ్ జైలుకు తరలించామని తెలిపారు. అనంరతం ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు నాటు సారా తయారు చేసినా.. విక్రయించినా, నాటు సారా తయారీకి అవసరమైన పటిక బెల్లాన్ని విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని బైండోవర్ ను అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా లేదా సంవత్సరం జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.

# నిందితులు బైండోవర్ కేసులు ఉల్లంఘిస్తే వారిపై కఠినంగా శిక్షిస్తాం

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తిని సబ్ జైలుకు తరలింపు



**దేవరకొండ, నవంబర్ 19 (జనంసాక్షి)**
నాటు సారా తయారు చేసినా,విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.క్రితం సెప్టెంబర్ నెలలో నేరేడు గుమ్మ మండలం జోడుబాయి తండకు చెందిన సభావత్ శంకర్ అనే వ్యక్తిని నల్ల బెల్లం పట్టిక కేసులో నిందితుడిగా ఉండి మళ్లీ అదే వ్యక్తి నిబంధనలు ఉల్లంఘించి నల్ల బెల్లం పట్టిక కేసులో మంగళవారం ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డాడు. దింతో మరల నల్ల బెల్లం పట్టిక కేసులు నిందితుడిగా వ్యవహరించినందుకు స్థానిక తహసిల్దార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ నిందితుడికి దేవరకొండ సబ్ జైలుకు తరలించామని తెలిపారు. అనంరతం ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు నాటు సారా తయారు చేసినా.. విక్రయించినా, నాటు సారా తయారీకి అవసరమైన పటిక బెల్లాన్ని విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని బైండోవర్ ను అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా లేదా సంవత్సరం జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.

# మండలంలో అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టండి



**చంద్రుగొండ, నవంబర్ 19 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామాలలో రోడ్లు గుంతల మాయంగా మారి ప్రమాదభరితంగా ఉన్నాయని, అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు ధారా వెంకటేశ్వరరావు నల్లమోతు వెంకటనారాయణ భూపతి రమేష్ మేడా మోహన్ రావు గాది లింగయ్య పాండ్ల అంజన్ రావు ఉప్పతల గణేష్ బాబురావు బాద్షా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తు కోసం లక్ష రూపాయల సహాయం



**సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 19. ( జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డిలి వారి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మృతి చెందిన పిల్లల భవిష్యత్తు కోసం అదనంగా లక్ష రూపాయల సహాయాన్ని అందిస్తానని మాట నిలబెట్టుకున్న లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డిలి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో కార్యకర్తల ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు నిరుపేద కుటుంబాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నర్సింహ్మ,సీనియర్ నాయకులు చెక్క నర్సింహ్మ,బైకని నరేందర్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్,మాజీ వార్డు మెంబర్ బోయినినర్సింహ్మ,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు జున్ను,చింతల లింగస్వామి,మినుగు గోపాల్,ఏపూరి శివయ్య,దుర్గం ముత్యాలు,పెద్దగోని వెంకటేష్ పెద్దగోని కృష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ

### ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ

**మునుగోడు నవంబర్19(జనంసాక్షి):**
మునుగోడు మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రోజున మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్,గీతమ్మ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప, హనుమాన్ మరియు శివ మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామం మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిలి నాగరాజు,మాజీ వార్డు సభ్యుడు పందుల నరసింహ,బండారి ఎల్లేష్, గుంటుక కృష్ణయ్య,గురు స్వాములు పోలే వెంకటేశ్వర్లు, మిరియాల రమాశంకర్,ఆలయ పూజారి శ్రీనివాసచారి,అయ్యప్ప హనుమాన్,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ ఎల్ఐసి లో ఎం.డి.ఆర్.టి సాధించిన మొదటి వ్యక్తిగా బుడిగబోయిన వెంకన్న..!

**○యూఎస్ఏలో కన్వర్షన్ మీటింగ్ కు అర్హత సాధించిన రైతుబిడ్డ**

**○హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు,గ్రామస్తులు**

పి.ఏ.పల్లి,నవంబర్ 19(జనంసాక్షి)
దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో ఎం.డి.ఆర్.టి 2025 సంవత్సరంలో సాధించిన మొదటి వ్యక్తిగా బుడిగబోయిన వెంకన్న ను దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజరు,సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎల్ఐసి ఆఫీస్ స్థాపించి నాటి నుండి నేటి వరకు ఎవరు కూడా నవంబర్ లో ఎం.డి.ఆర్.టి పొందలేదు అని అన్నారు. దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో మొదటిసారిగా ఎం.డి.ఆర్.టి సాధించి, యూఎస్ఏ లో నిర్వహించే సమావేశానికి అర్హత పొందిన బుడిగబోయిన వెంకన్నను బ్రాంచ్ తరపున ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు కుటుంబానికి చెందిన బుడిగబోయిన సాంబయ్య - లక్ష్మీ దంపతుల రెండవ కుమారుడు అయినటువంటి బుడిగబోయిన వెంకన్న ఎల్ఐసి లో ఉన్నత శిఖరానికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు,స్నేహితులు గ్రామస్తులు వ్యక్తం చేశారు. ఇంకా ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్,డెవలప్మెంట్ ఆఫీసర్ పి. శంకర్,దేవరకొండ బ్రాంచ్ సిబ్బంది, మరియు తోటి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య**



**భువనగిరి, నవంబర్ 19(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%ుూఖుఖీ%) భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి మండలములో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఇప్పటికే రెండు సంవత్సరాలు కాలయాపన జరిగిందని వెంటనే ఉద్యోగులకు, ఉపాధ్యాయు లకు రావాల్సిన పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని 60% ఫిట్ మెంట్ %ూ=జ% ప్రకటించాలని, 23 -8-2010 ముందు నియమాకం కావడిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఉత్తీర్ణత శాతాన్ని తగ్గించాలని, గురుకుల,మోడల్, గురుకుల స్కూల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, వారికి హెల్త్ కార్డులు జారీ చేయాలని, పెండింగ్ డి.ఎ లను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ మండల మహాసభలో జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, జి.వి. రమణారావు, వి.శ్రీదేవి, పూర్వ జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. సుదర్శన్ రెడ్డి, పి.రవీందర్, జె. మల్లేశం తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీఅధ్యక్షులు పి. సుదర్శన్ రెడ్డిప్రధాన కార్యదర్శి జె. రవీందర్ఉపాధ్యక్షులు డి. సునీత,రామ దాస్, జె. మల్లేశం,మండల ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా డి. స్వామి,వి. శ్రీదేవిలు పరిశీలకు గా ముక్కెర్ల యాదయ్య, జీవి రమణ రావు, ఇటికాల మల్లేశం వ్యవరించారు.





## విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయటమే లక్ష్యం

**కల్లూరు నవంబర్ 19(జనంసాక్షి)**
విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయడమే సంస్థ లక్ష్యం అని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. మండల పరిధిలోని పెద్ద కోరు కొండి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు బుధవారం నిర్వహించారు. కల్లూరు, పెనుబల్లి, మండలాలకు చెందిన వినియోగదారులు పాల్గొని 18 సమస్యలపై చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో విద్యుత్ 11 కేవీ తీగలు ఇళ్లపై నుండి వేలాడుతున్నాయని వాటిని రోడ్డు పక్కకు మార్చాలని వినతి పత్రం అందజేశారు. కల్లూరు కు చెందిన మద్దినేని శ్రీనివాసరావు విద్యుత్ బిల్ సరిచేయాలని వినతి పత్రం అందజేశారు. అధికారులు పలు సమస్యలను అక్కడున్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేసి వినియోగదారులు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ నెంబర్స్ కే. రమేష్, దేవేందర్, సత్తుపల్లి డి ఈ రాములు, ఏ డి ఏ ఎన్. సతీష్, పెద్ద కోరుకొండి ఏ ఇ రామిరెడ్డి, కల్లూరు ఏ ఇ పి వెంకట్ , పెనుబల్లి లంకపల్లి ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థికి వీల్ చైర్ బహుకరించిన ప్రిన్సిపల్

**దేవరకొండ, నవంబర్ 19(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ఎం. కె .ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) ప్రిన్సి పాల్ డాక్టర్ రమావత్ రవి వారి తండ్రి క్రీ శే రామావత్ ప్రీత్యా నాయక్ జ్ఞాపకార్థం కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చైర్ బహుకరించారు. దేవరకొండ లయన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న దివ్యంగా విద్యార్థి రమావత్ సాయి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జిలింగారెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ జోన్ చైర్మన్ వనం శ్రీనివాసులు, అధ్యక్షులు నల్లమాద నారాయణరెడ్డి , సెక్రటరీ లకుమారపు మల్లయ్య , ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, కళాశాల గోల్డ్ మెడల్ సెక్రటరీ ఎం జె ఎఫ్ లయన్ ధనుంజయ, లయన్ మోర భీష్మాచారి, లయన్ చీరెళ్ళ వెంకటేశ్వర్లు, పగిడిమర్రి శ్రీనివాసులు,రాము చౌహన్ ,నీల బుచ్చయ్య, బుడిగ వెంకటయ్య, వనం ప్రభాకర్, కే దినేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# పెండింగ్ వేతనాలు చెల్లించాలని మున్సిపాలిటీ కార్మికులు ధర్నా.

**కల్లూరు నవంబర్ 19(జనం సాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న,కార్మికులు, సిబ్బంది గత ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని తమ వేతనాలను వెంటనే అందించాలని కోరుతూ బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .గత ఆరు నెలలుగా వేతనాలు అందక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని అవస్థలు పడుతూ కుటుంబ భారం మోయలేకపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిత్యవసరాలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడే సమయంలో ఆరు నెలలైనా వేతనాలను ప్రభుత్వం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు.. వేతనాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కు, అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, పార్థసారథి , ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు తోపాటు మున్సిపాలిటీ కార్మికులు ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ సహాయ కార్యదర్శి వజీర్మియా నాయకులు ప్రకాష్, సుధాకర్ ,చిన్న, మణికుమార్ తదితర మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం

**బూర్గంపహాడ్ నవంబర్ 19 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం టి. ఆర్ అండ్ జె.సి బాలికల పాఠశాలలో డీఈవో ఆదేశాల మేరకు ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ ట్రైనర్ ఎం.డి. ఖాసీం విద్యార్థులకు 10 వ తరగతి తర్వాత లభ్యమయ్యే కెరియర్లు, భవిష్యత్తులో డిమాండ్ ఉన్న కెరియర్లు, వ్యక్తిగత లక్ష్యాలకు తగిన కెరీర్ను ఎంచుకోవడం ఎలా...? అనే కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమకు ఉన్న సందేహాలను తెలుసుకోవడంతో కార్యంక్రమం మరింత ప్రయోజనకరంగా మారింది. ఈ కార్యక్రమంలో సిన్సిపల్ జి. హరిత, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ పి. స్వర్ణముఖి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టరాదు: సీఐ రవీందర్

**గుండాల, నవంబర్ 19 (జనంసాక్షి)**



గుండాల మండలంలో రోడ్లపై మొక్కజొన్న, వడ్లు ఆరబెట్టరాదని సీఐ లోడిగ రవీందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ధాన్యం ఆరబెట్టిన రైతులను కలిసి మొక్కజొన్న, తదితర పంటలను ఆరబెట్టడం వల్ల వాహనాలు స్కిడ్ పై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో కొన్నిసార్లు ప్రాణాలు పోయిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. రైతులు తమ పంటలను రోడ్లపై కాకుండా తమ తమ పంట పొలాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు.

# భద్రాద్రి జిల్లా డీఎంఎఫ్ నిధులను పక్క జిల్లాలకు మళ్లించడం అన్యాయం

## సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్



**టేకులపల్లి, నవంబర్ 19(జనంసాక్షి):** భద్రాద్రి జిల్లా ప్రజల హక్కైన డీఎంఎఫ్ నిధులను ప్రభుత్వం అన్యాయంగా పక్క జిల్లాలకు తరలించడం పట్ల సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న బొగ్గు, ఖనిజ సంపదల ఆధారంగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన డీఎంఎఫ్ నిధులు ఈ జిల్లాలోనే వినియోగించాల్సినవని, కానీ వాటిని వేరే జిల్లాలకు మళ్లించడం పూర్తిగా అనుచితమని ఆయన అన్నారు.మన జిల్లాలో ఉన్న ప్రజలు, గిరిజనులు పర్యావరణ,పారిశ్రామిక భారాన్ని భరిస్తున్నారు. ఈ ఖనిజ సంపదలపై ఆధారపడి వచ్చిన ఆదాయంలో భాగంగా ఏర్పడిన డీఎంఎఫ్ నిధులు మన జిల్లాలో ఉన్న పీడిత గ్రామాల రోడ్ల అభివృద్ధి, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలకు వినియోగించాల్సి ఉంది. కానీ ఇప్పుడు వందల కోట్ల రూపాయల నిధులను ఇతర జిల్లాల ప్రాజెక్టులకు తరలించడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పెద్దద్రోహం అని విమర్శించారు. సురేష్ నాయక్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలా పెద్ద ఎత్తున నిధుల ను వేరే జిల్లాలకు తరలిస్తున్నా మన జిల్లా ప్రజా ప్రతినిధులు నిశ్శబ్దంగా చూస్తున్నారు. వందల కోట్ల రూపాయల నిధులు మన కళ్ల ముందే పోతున్నా, వారు పదవులు కాపాడుకోవడం గురించే ఆలోచిస్తున్నారని, జిల్లాలోని ప్రజల సొమ్మును దక్కించలేక పోతున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రజల హక్కుల విషయంలో నిశ్శబ్దం వహించడం బాధ్యతారాహిత్యం అన్నారు.ఈ డీఎంఎఫ్ నిధుల తో మన జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో రోడ్లు, వైద్య సదుపాయాలు, పాఠశాలలు, తాగునీటి పథకాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చునని అన్నారు.కానీ ఈ నిధులను ఇతర జిల్లాలకు తరలించుకొని పోతే,మన గిరిజన ప్రాంతాల అభివృద్ధి దశాబ్దాల పాటు వెనుకబడి పోతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక జిల్లాగా జాతీయ స్థాయిలో ప్రభుత్వాలకు వెన్నెముకగా ఆదాయాన్ని కల్పిస్తుంటే, ఇప్పటికీ ఈ జిల్లాలో గిరిజన ప్రాంతాలన్నీ వెనుకబాటు తనం నుండి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేక పోతున్నా యన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిధుల బదిలీని నిలిపివేసి, భద్రాద్రి కొత్తగూడెం ప్రజల హక్కులు కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జిల్లాకు చెందిన డిఎంఎఫ్ నిధులను ఈ జిల్లా అభివృద్ధికి కేటాయించ కుంటే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమంగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయటమే లక్ష్యం

**కల్లూరు నవంబర్ 19(జనంసాక్షి)**

విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయడమే సంస్థ లక్ష్యం అని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. మండల పరిధిలోని పెద్ద కోరు కొండి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు బుధవారం నిర్వహించారు. కల్లూరు, పెనుబల్లి, మండలాలకు చెందిన వినియోగదారులు పాల్గొని 18 సమస్యలపై చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో విద్యుత్ 11 కేవీ తీగలు ఇళ్లపై నుండి వేలాడుతున్నాయని వాటిని రోడ్డు పక్కకు మార్చాలని వినతి పత్రం అందజేశారు. కల్లూరు కు చెందిన మద్దినేని శ్రీనివాసరావు విద్యుత్ బిల్ సరిచేయాలని వినతి పత్రం అందజేశారు. అధికారులు పలు సమస్యలను అక్కడున్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేసి వినియోగదారులు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ నెంబర్స్ కే. రమేష్, దేవేందర్, సత్తుపల్లి డి ఈ రాములు, ఏ డి ఏ ఎన్. సతీష్, పెద్ద కోరుకొండి ఏ ఇ రామిరెడ్డి, కల్లూరు ఏ ఇ పి వెంకట్ , పెనుబల్లి లంకపల్లి ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.



# కుటుంబాన్ని తీర్చిదిద్దిన ఆదర్శవంతురాలు సేవురి

## సేవురికి నివాళ్లు అర్పించిన నేతలు

**కారేపల్లి , నవంబర్19(జనంసాక్షి) :**

మారుమూల గిరిజనగ్రామంలో ఉన్న తన పిల్లలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన భూక్యా శేవురి ఆదర్శవంతురాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావుఅన్నారు. కారేపల్లి మండలం రూప్లాతండాలో బుధవారం భూక్యా సేవురి సంస్మరణ కార్యక్రమంలో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన సేవురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సేవురి కూమారులు భద్యా, బాలు, లాల్‌సింగ్, వాల్యా, కుమార్తెలు శాంతి, ఝాన్సీ లను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ జగన్, మాజీ సర్పంచ్‌లు భూక్య రంగారావు. ధరావత్ కిషన్. భూక్య సైదా, గ్రామ పెద్దలు తుళ్లూరు వెంకటేశ్వర్లు(బాబు), కరపటి సీతారాములు, మేకల వీరన్న, వడ్డారి వీరబాబు, అయినాల రామలింగయ్య, సూర సుబ్బారావు. కల్తీ రామచంద్రయ్య, నునావత్ గన్యా,చాగంటి వెంకటేశ్వర్లు, చంద్రు, భూక్య పూల్‌సింగ్, తావూరియా, దస్రు, బద్దులాల్, రవీందర్, బాలాజీ, రాము, హరిదాస్, రవి, వెంకన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాల్య వివాహాలపై అవగాహన

**కారేపల్లి , నవంబర్19(జనంసాక్షి) :**



కారేపల్లి కస్తూర్భాగాంధీ విద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ రైట్ కన్వెషన్ వీక్ ను పురష్కరించుకోని విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు నాటికలు, పాటలతో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయన్నారు. బాలికలు మానసికంగా, శరీరకంగా ఎదుగుల లేకుండా వివాహాలు చేయటం చట్టవిరుద్ధమని విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, సీహెచ్.ఝాన్సీ, స్వాతి, ఎండీ.షాహినాసుల్తానా, బీ.రమ తదితరులు పాల్గొన్నారు.